రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

మార్చి 03, 2014

# బీహారుకు ప్రత్యేక ప్రతిపత్తి

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

మన దేశము తూర్పు భాగములో చాలా రాష్ట్రాలు వేరే రాష్ట్రలుతో పోల్చితే ఆర్థికముగా వెనుకబడి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో ప్రకృతి కూడా అనుకూలించదు. వారి ఆర్థిక వనరులు కూడా అంతంతమాత్రమే. కాబట్టి ఇటువంటి రాష్ట్రాలకు ప్రత్యేక ప్రతిపత్తి కావాలని ఆసిస్తాయి, దానివలన ఆ రాష్ట్రాలకు కేంద్రము నుంచి ఆదాయము మరయు కేటాయింపులు లభించును.

బీహార్ కూడా అటువంటి ప్రత్యేక ప్రతిపత్తిని ఆశించే రాష్టము. బీహరుని, బీహారు మరియు ఝార్ఖండ్ రాష్ట్రాలుగా విభజించిన తరువాత ప్రకృతి వనరులు అంతా ఝార్ఖండ్ భాగాములోకి వెళ్ళాయి. చాల సంవత్సరములు నుండి బీహారుకు ప్రత్యేక ప్రతిపత్తి కావాలని ఎన్.డి.ఎ ప్రభుత్వం డిమాండు చేస్తున్నది. ఈ విషయముపై అన్ని రాజకీయ పార్టీలు అంగీకరిస్తున్నాయి. గత రెండు సంవత్చరముల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బీహారుకు ప్రత్యేక ప్రతిపత్తి ఇచ్చేందుకు ఆలోచిస్తాము అని జే.డి.(యు)కు స్నేహహస్తం అందించినది. 2013 జనరల్ బడ్జెట్ ప్రసంగములో కేంద్ర ఆర్థిక మంత్రి బీహారుకు ప్రత్యేక ప్రతిపత్తి ఇచ్చేందుకుగాను కమిటీని నియమిస్తాము అని ప్రకటించారు. ఈ హామీ ఆ రాష్ట్ర ఆర్థిక అవసరాలుకన్న రాజకీయాలు అవసరాలు కోసమే చేసినట్టు ఉన్నది. బీహారుకు ప్రత్యేక ప్రతిపత్తి వస్తుంది అని జే.డి.(యు)ను నమ్మించడమే యు.పి.ఎ. యొక్క ముఖ్య ఉద్దేశం. కానీ జే.డి.(యు) యొక్క తెలివిగల నాయకత్వం ఈ మాయలో ఎలా పడినదో అర్థము కావడము లేదు. యద్రుచికముగా ఇది బీజేపి మరయు జే.డి.(యు) ల మద్య విభేదాలు కలిగి విడిపోయినప్పుడే ఈ విషయం తెరపైకి వచ్చింది. ఎప్పుడైతే జే.డి.(యు) సొంతముగా నిలద్రొక్కు కొన్నదో అప్పుడు దీనిని గురించి ఎవరూ మాట్లాడలేదు. ఆర్.జె.డి., జే.డి.(యు)ల మధ్య కాంగ్రెస్ తన పాతమిత్రుడు అయిన ఆర్.జె.డి.నే ఎంచుకోన్నది. వార్తాపత్రికల ప్రకారము ఆర్.జే.డి మరయు కాంగ్రెస్ మధ్య సీట్ల విభజనప్రతిష్ఠంబన ఉన్నది. జే.డి.(యు) ఈ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి కావాలని రాష్ట్రవ్యాప్తముగా ధర్నాలు నిర్వహించినది. ఒక్క సారి ఈ విషయంపై మోసపోయిన తరువాత కూడా మళ్ళి కాంగ్రెస్స్ తో పొత్తు పెట్టుకోనేందుకు ప్రయత్నిస్తున్నట్టు కధనాలు మీడియాలో వస్తున్నాయి.

* * * * *